నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూసాపేట్ వార్డు కార్యాలయం, గూడ్స్‌షెడ్ రోడ్డు, యాదవ బస్తీ, అంబేడ్కర్‌నగర్, ఎస్పీ నగర్, జేపీ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఓల్డుబోయినపల్లి బీజేపీ నాయకులు



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు తిరుపతియాదవ్, సత్యమూర్తి తదితరులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఓల్డుబోయినపల్లికి చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు. యూసుఫ్‌గూడ భవానీనగర్‌లో చేపట్టిన ప్రచారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావుతో కలిసి బీజేపీ నాయకులు ఏనుగుల తిరుపతియాదవ్, సత్యమూర్తి, డా.భీంరావు, వరుణ్‌రాజు తదితరులు పాల్గొని బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఆలయాల్లో కార్తీక మాసం పూజలు ప్రారంభం



కార్తీకమాసం తొలిరోజున శివాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): హరిహరులకు ప్రీతికరమైన కార్తీకమాసం బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో నదీస్నానాలు, విశేష పూజలు, వ్రతాలు, దీపారాధనలు వంటి పలు కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. కార్తీకమాసం ప్రారంభం కావడంతో కూకట్‌పల్లిలోని పాత శివాలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొంది. ఆలయంలో కొలువుదీరిన శివయ్యను భక్తులు దర్శించుకున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాజీ ఛైర్మన్ తులసీరావు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి



కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న అంబేడ్కర్‌నగర్ వాసులు

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, మంజీరా వాటర్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని స్థానికులు బుధవారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పగిలిన మ్యాన్‌హోల్స్ స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీరు లోప్రెజర్‌తో వస్తుందని కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చారని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బోయ కిషన్, బప్పిరప్ప, వెంకటేష్, రంగస్వామి, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్న జీయర్ స్వామిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిని బుధవారం బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, బీఆర్ఎస్ నాయకుడు యం.నసీర్ మర్యాద పూర్వకంగా కలిశారు. తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు వారు తెలిపారు.



చిన్న జీయర్ స్వామితో బీఆర్ఎస్‌నాయకులు

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నాగేంద్రచారి



దుండిగల్ ,అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన నాగేంద్రచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి జాతీ య కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ఐజేయూ జాతీయ, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

టపాసులు కాల్చొద్దన్నందుకు ఘర్షణ

యూసుఫ్‌గూడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 20న యాదగిరినగర్ కమాన్ గల్లీలో దీపావళి పండుగ సందర్భంగా కలీం అనే వ్యక్తి టపాసులు కాలుస్తుండగా రఫత్ సయ్యద్ వద్దని చెప్పారు. దీంతో కొంతసేపు వాగ్వాదం జరిగింది. ఇరు కుటుంబాల వారు ఘర్షణ పడుతుండగా 100కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు మహిళలు, పురుషులు బూతులు తిట్టుకుంటూ, పిడి గుద్దులు గుద్దుకుంటున్న ఇరువర్గాలను చూసి చెదరగొట్టారు. ఘర్షణకు కారణమైన కలీం, రఫత్ సయ్యద్‌ను అదుపులోకి తీసుకొని ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మరో ప్రాంతంలో..

లక్ష్మీనరసింహ నగర్‌కు చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ కాకర్స్ కాల్చి సమీపంలోని ప్రార్థన మందిరంలోకి విసిరారని ఇదే బస్తీకి చెందిన సయ్యద్ సాదిక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సార్లు వచ్చినా.. ఆపరేటర్లు రారాయే..!

- సమయపాలన పాటించని ఓట్‌సోర్సింగ్ ఉద్యోగులు
- బయోమెట్రిక్ హాజరు పెట్టినా ప్రయోజనం శూన్యం
- ప్రశ్నించలేని స్థితిలో అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం అంటే ప్రతి ఒక్కరికీ భయంతో పాటు బాధ్యత ఉంటుంది. సమయానికి ఆఫీసుకు వెళ్లాలని ఉంటుంది. కానీ ఇక్కడ అధికారులు మారుతున్నా వారి కార్యాలయాల్లో పనిచేసే ఆపరేటర్లు, ఇతరత్రా సబ్ స్టాఫ్ ఏళ్ల తరబడి అక్కడ ఉండటంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారైంది. దీంతో జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్స్‌తో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

బయో మెట్రిక్ అయినా మారని తీరు..

జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లో గ్రేటర్‌లోనే తొలిసారిగా ఈ ఏడాది జూలై నెలలో బయోమెట్రిక్ హాజరు అమల్లోకి తెచ్చారు. అయినా జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఉదయం 10.30 గంటలకు ఆఫీసుకు రావాల్సి ఉన్నా కొందరు 11.30 గంటల వరకు వస్తూనే ఉన్నారు. జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం 6 గంటలు పని. అందుకోసం సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల మధ్య బయోమెట్రిక్ హాజరు వేసి ఇంటికి వెళ్తున్నారు. జీహెచ్‌ఎంసీలో ఉద్యోగం చేస్తున్నారంటే సమాజంలో పరపతి ఎలా ఉంటుందో తెలియంది కాదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగం అయినా సరే జీహెచ్‌ఎంసీలో ఏం పని ఉన్నా చెప్పండి మేం చేపిస్తాం అంటూ ఇచ్చే హామీలు అన్నీ ఇన్నీ కావు. సంబంధిత సెక్షన్ ఆఫీసర్ల కంటే అందులో ఆపరేటర్లుగా పనిచేసే వారే చక్రం తిప్పడంలో దిట్ట అని చెప్పవచ్చు. ఇదే తల బిరుసుతో అధికారులు సమయానికి విధులకు వచ్చినా సంబంధిత ఆపరేటర్లు రావడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.



జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం



బయోమెట్రిక్ హాజరు వేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

మౌనంగా అధికారులు..

ఎవరు ఏ డేటా ఇవ్వమన్నా.. సమాచారం అడిగినా ఇవ్వడానికి ఆపరేటర్ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూడక తప్పడం లేదు. అలా అని వీరిని ప్రశ్నిస్తే తమ భవిష్యత్తు ఏంటని లోలోన సంబంధిత బాస్‌లు భయపడుతున్నారట. అధికారి పనితీరు, వ్యవహార శైలి అంతా వీరికి తెలుసు కాబట్టి తొందర పడి ఒక్క మాట అనాలంటే ఆలోచిస్తున్నారట. అలాగని ఎవరైనా మా సెక్షన్‌లో ఆపరేటర్‌ను మార్చండి అని చర్చించేలోపు వద్దులే సార్ వదిలేయండి అతను/ఆమె గురించి మీకు తెలిసే అడుగుతున్నారా అని ఎదురు ప్రశ్నిస్తున్నారట. దీంతో కాస్త ఇబ్బంది పడుతున్న అధికారులు కూడా వారి ఆలోచన విరమించుకుంటున్నారని తెలిసింది. దీంతో జీహెచ్‌ఎంసీలో వివిధ పనుల నిమిత్తం మధ్యాహ్నం 12 గంటలలోపు వచ్చిన ప్రజలు సంబంధిత కార్యాలయాల్లో ఆపరేటర్లు రాకపోవడంతో వెనుదిరిగిపోతున్నారు. పరిపాలనా వ్యవహారాలు చూడాల్సిన అధికారులు సైతం ప్రశ్నించకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారైంది. అంతర్గత బదిలీలు చేయడం లేదా పనిచేసేలా సంబంధిత అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

హాజరు పరిశీలిస్తున్నాం

అధికారులు వచ్చినా ఆపరేటర్లు సమయానికి రావడం లేదన్న విషయం మా దృష్టికి రాలేదు. రోజుకు ఆరు గంటల సమయం పనిచేయాలి. వారానికి 36 గంటల హాజరు ఉందా లేదా అని చెక్ చేస్తున్నాం. కూకట్‌పల్లి జోన్‌లోనే బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి జడ్సీకి నివేదిక అందిస్తాం.

- శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ, కూకట్‌పల్లి జోన్



పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్‌తో ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ నర్సింహరాజు



సమాజానికి పోలీసులు అందించే సేవలను విద్యార్థులకు వివరిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ముఖ్య ఉద్దేశమని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ అన్నారు. సమాజానికి పోలీసులు అందించే సేవలను విద్యార్థుకు వివరించారు. అక్టోబరు 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీసు వారోత్సవాల్లో భాగంగా బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. షీ టీమ్స్, సైబర్ క్రైం, ఆయుధ చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసింగ్‌లో ఉన్న అనేక విభాగాలు, వెపన్స్, కమ్యూనికేషన్ వింగ్స్, షీ టీమ్స్, సైబర్ క్రైం వింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి పోలీసులు శాంతిభద్రతలను ఏ విధంగా కాపాడుతున్నారనే అంశాలను డీసీపీ విద్యార్థులకు వివరించారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు బాలానగర్ సీఐ నర్సింహరాజు, సిబ్బందిని డీసీపీ అభినందించారు. కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ టి.నర్సింహరాజు, డీఐ సక్రం, ఎస్సై మహ్మద్ హాజీమియా, అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, వినోద్‌కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి

ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేసిన గోపాల్‌నగర్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గోపాల్‌నగర్‌లో యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పలువురు కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి బాధితులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ తమ సమస్యను పరిష్కరిస్తామని, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. మేం కాకపోతే మీరు ఇప్పట్లో ఇళ్లు కట్టుకోలేరని, తాము అడిగిన పర్సంటేజీకి ఒప్పుకోవాలని అగ్రిమెంట్లు చేసుకుంటూ గందరగోళం సృష్టిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ స్థలాల్లో మీరు ఇండ్లు కట్టుకోవచ్చని, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నచ్చినట్లు నిర్మాణాలు చేసుకోవాలని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.



యూఎల్‌సీ ప్లాట్ల యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యేను కలిసిన వారిలో మురళి, వెంకట్‌రెడ్డి, రవివర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేష్, ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇందిరానగర్ బస్తీలో ఇళ్ల సర్వే పూర్తి

- త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావుకు అందనున్న నివేదిక
- ఆ వెంటనే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల నిర్వహణకు కసరత్తు

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో ఉన్న గుడిసెలు/ఇండ్ల సర్వే కోసం ఏర్పాటు చేసిన అడహక్ కమిటీ సర్వే పూర్తి చేసింది. ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆ సంఘం జనరల్ సెక్రెటరీ, కోశాధికారి తమ పదవులకు రాజీనామా చేయడంతో సంఘంను రద్దు చేసి ఇండ్ల సర్వే కోసం ఎమ్మెల్యే ఆదేశాలతో అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఇళ్ల సర్వే పూర్తి చేశారు. బస్తీలో ఒకప్పుడు 1100 గుడిసెలు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్య 1600లకు చేరినట్లు సర్వేలో తేలినట్లు తెలిసింది. అందులో 998 మంది మాత్రమే అసలైన లబ్ధిదారులు కాగా, రోడ్డు విస్తరణలో గుడిసెలను కోల్పోయిన వారు 180 మంది, పాత గుడిసెలు ఉన్న వారు 450 మంది ఉంటారని.. మొత్తం కలిపి 600 పైచిలుకు ఉండవచ్చునని సర్వే రిపోర్టును బట్టి తెలుస్తోంది. గతంలో పనిచేసిన సంఘం సభ్యులు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించి నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లాట్స్ కొనుగోలు చేసినట్లు బస్తీ వాసులు అంటున్నారు. సంఘం సభ్యులతో పాటు స్థానిక నాయకులు కొందరు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించినట్లు తెలిసింది. ఓ బడా నేత అండదండలతోనే గుడిసె వాసులను బురిడీ కొట్టించి ప్లాట్ల అమ్మకాలు చేపట్టారని బస్తీ వాసులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సర్వే నివేదికను రెండు రోజుల్లో ఎమ్మెల్యే కృష్ణారావుకు అందజేసి ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు బస్తీ పెద్దలు కసరత్తు మొదలుపెట్టారు.



అయ్యప్ప స్వాములకు భిక్ష ప్రారంభోత్సవంలో ప్రేమ్‌కుమార్

అయ్యప్పస్వాములకు భిక్ష ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లోని షిర్డీ సాయి బాబా దేవాలయ ప్రాంగణంలో బుధవారం ఆయన భిక్షను ప్రారంభించారు. మణికంఠ భక్తసమాజం ఆధ్వర్యంలో ప్రతిరోజూ మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎల్.రాజా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప మాలధారులకు భిక్ష వడ్డిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సెవెన్‌హిల్స్ కాలనీలో..

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సెవెన్‌హిల్స్ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరై అయ్యప్ప మాలాధరణ భక్తులకు భిక్షను వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా జరుగుతున్న అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు అన్నదానం ఉంటుందన్నారు. అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి



ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మెరీనా స్కై అధ్యక్షుడు ఓంకార్ రెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటేందుకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని మెరీనా స్కైస్ అధ్యక్షుడు ఓంకార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ కార్యదర్శి సుమిత్, సభ్యుడు ఉదయ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. మూసాపేట్, కైత్లాపూర్, ఐడీఎల్ ట్యాంక్ మార్గం ద్వారా వెళ్లి రోజూ గేటెడ్ కమ్యూనిటీల్లో వేల మంది పనిచేస్తున్నారన్నారు. రానున్న విల్లాలు, బహుళ అంతస్తుల భవనాలను దృష్టిలో పెట్టుకొని పాదచారులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆటోలు, బస్సులు దిగి రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

రెస్టారెంట్‌లో కుప్పకూలి యువకుడి మృతి



భువనకుమార్ మృతదేహం

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఓ హోటల్‌లో భోజనం చేసిన యువకుడు అకస్మాత్తుగా కుప్పకూలి మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన భువనకుమార్(24) ఎంసీఏ పూర్తి చేసి నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 3లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా ఈ నెల 21న రాత్రి భువనకుమార్ స్నేహితులతో కలిసి ఓ రెస్టారెంట్‌లో భోజనం చేయడానికి వెళ్లాడు. అక్కడ చికెన్ బిర్యానీ, చికెన్ లాలీపాప్ తిన్నాడు. అనంతరం నిమ్మరసం తాగి మళ్లీ గోంగూర తిన్నాడు. అనంతరం చేతులు కడుక్కునేందుకు కుర్చీలో నుంచి లేవగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడి స్నేహితులు, రెస్టారెంట్ సిబ్బంది సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వైద్యులు సీపీఆర్, షాక్ చికిత్స చేశారు. స్పందన లేకపోవడంతో మృతిచెందినట్లు నిర్ధారించారు. స్నేహితులు మృతుడి తండ్రికి సమాచారం ఇచ్చారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

షాపూర్‌నగర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లుల బకాయిలు సకాలంలో చెల్లించని వారిపై చర్యలు అధికారులు సిద్ధమవుతున్నారు. మొండి బకాయిదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనేందుకు ఉపక్రమిస్తున్నారు. ఒక నెల బిల్లులు చెల్లించకున్నా మీటర్ల కనెక్షన్ తొలగించేందుకు నడుం బిగిస్తున్నారు. వినియోగదారుడికి విద్యుత్ బిల్లు అందజేసిన 14 రోజుల్లోగా చెల్లించకుంటే కనెక్షన్ కట్ చేయాలంటూ ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలను కింది స్థాయి సిబ్బంది అమలు చేస్తున్నారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని సూచిస్తున్నారు. బిల్లులు సకాలంలో చెల్లించని వారు లేట్ ఫీజు కింద రూ. 25 అదనంగా కట్టాల్సి ఉంటుందని సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. జరిమానా లేకుండా వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని అధికా రులు కోరుతున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో పేదలపై తగ్గిన ఆర్థిక భారం

షాపూర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిన నేపథ్యంలో బుధవారం సూరారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి వర్గాలపై తగ్గిన ఆర్థిక భారంపై అవగాహన కల్పించారు. సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగి న ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, కౌన్సిల్ మెంబర్ దుర్యోధనరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తగ్గిన జీఎస్టీని పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. జీఎస్టీ తగ్గింపుతో అన్నింటిపై ధరలు తగ్గనున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్‌రెడ్డి, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సిద్దార్థ్, సరోజ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 25, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 41, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.55, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



తారానగర్‌లో సదర్ ఉత్సవాల్లో పల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, యాదవులు

ఘనంగా సదర్ ఉత్సవాలు

గచ్చిబౌలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి తారానగర్‌లో మంగళవారం రాత్రి సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ పాల్గొని సదర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సదర్ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దున్నపోతుతో నిర్వహించిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, కొండల్ రెడ్డి, పెద్ద సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో..

చందానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సదర్ సమ్మేళనాలు ప్రజలకు వినోదం, వికాసం కలిస్తాయని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్తీక మాసంలో సదర్ ఉత్సవాలను నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఆలయాల్లో కార్తీక మాసం పూజలు ప్రారంభం



లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

భెల్‌కాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. హరిహరుడకి అత్యంత ప్రీతి ప్రదమైన కార్తీకమాసంలో నిర్వహించే కార్తీకమాస సమారాధన ఉత్సవాలు భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్తీ మాసం నెలరోజుల పాటు యోగేశ్వర, యోగేశ్వరీ ఆలయంలో ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దేవస్థానంలో పరిధిలోని అన్ని ఆలయాల్లో విఘ్నేశ్వర పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిగాయి. వేంకటేశ్వర స్వామి ఆలయంలో నెలరోజుల పాటు జరిగే కార్తీక దామోదర పూజలను వైభవంగా ప్రారంభించారు. శివాలయంలో నందీశ్వరునికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. యోగేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని పూజలు, కార్తీక దీపారాధనలు చేశారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

కార్తీకమాసం, స్వాతినక్షత్రం సందర్భంగా బుధవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామి ఉపాలయంలో ఉదయం 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు, ఫల రసాలతో అభిషేకం నిర్వహించారు.

లక్ష్మీగణపతి ఆలయంలో..

చందానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో కార్తీక మాసం పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.



యాదగిరినగర్‌లో ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

దీపక్‌రెడ్డికి మద్దతుగా బీజేపీ నేతల ఎన్నికల ప్రచారం

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా యూసుఫ్‌గూడ డివిజన్ యాదగిరినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు హాజరై పార్టీ నాయకులతో కలిసి బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు కె.నరేష్, నాయకులు నరేందర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మియాపూర్ డిపోలో పనిచేస్తూ గుండె పోటుతో మృతి చెందిన ఉద్యోగి పండరి కుటుంబ సభ్యులకు రూ.1.25 లక్షలు అందజేస్తున్న సిబ్బంది.

- మియాపూర్ (ఆంధ్రజ్యోతి)

రెస్టారెంట్‌లో కుప్పకూలి యువకుడి మృతి



భువనకుమార్ మృతదేహం

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఓ హోటల్‌లో భోజనం చేసిన యువకుడు అకస్మాత్తుగా కుప్పకూలి మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన భువనకుమార్(24) ఎంసీఏ పూర్తి చేసి నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 3లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా ఈ నెల 21న రాత్రి భువనకుమార్ స్నేహితులతో కలిసి ఓ రెస్టారెంట్‌లో భోజనం చేయడానికి వెళ్లాడు. అక్కడ చికెన్ బిర్యానీ, చికెన్ లాలీపాప్ తిన్నాడు. అనంతరం నిమ్మరసం తాగి మళ్లీ గోంగూర తిన్నాడు. అనంతరం చేతులు కడుక్కునేందుకు కుర్చీలో నుంచి లేవగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడి స్నేహితులు, రెస్టారెంట్ సిబ్బంది సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వైద్యులు సీపీఆర్, షాక్ చికిత్స చేశారు. స్పందన లేకపోవడంతో మృతిచెందినట్లు నిర్ధారించారు. స్నేహితులు మృతుడి తండ్రికి సమాచారం ఇచ్చారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు అంచుల్లో బ్యానర్లు

- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు



మసీద్‌బండ నుంచి హెచ్‌సీయూకు వెళ్లే రోడ్డు అంచులో ప్రమాదకరంగా ఉన్న బ్యానర్



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి పాపిరెడ్డినగర్ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బ్యానర్

చందానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విందులు, వినోదాలు, జన్మదిన వేడుకలు, బహిరంగ సభల సూచికగా ఫ్లెక్సీలు, బ్యానర్లు, ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తుంటారు. అయితే వాటిని రోడ్ల అంచుల్లో, మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు రాకపోకల సమయంలో ప్రమాదాలకు దారితీసే విధంగా ఉంటున్నాయి. రాజకీయ పార్టీలకు సంబంధించిన భారీ కటౌట్స్ సైతం ప్రమాదాలకు కారణంగా నిలిచేలా ఉంటున్నాయని పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతాయనే విషయం అధికారులకు తెలిసినప్పటికీ చూసీచూడనట్లు వ్యవరిస్తున్నారని, ఇది మంచిది కాదని పలువురు అంటున్నారు.గతంలో జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్ల అంచుల్లో ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటుపై నిషేధం ఉండేది. ఎవరైనా ఏర్పాటు చేసినా వెంటనే అధికారులు తొలగించేవారు. లేదా ఏర్పాటు చేసిన వారే స్వయంగా తీసివేసేవారు. అయితే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి అంచుల్లోనూ భారీ కటౌట్స్ పెడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మాధవహిల్స్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ మాధవహిల్స్ కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాదయాత్ర చేసి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ పొంగిపొర్లుతోందని, ఔట్‌లెట్ సరిగా లేక రోడ్లపై ప్రవహిస్తుందని, సీసీ రోడ్లు వేయాలని, తాగునీటి సరఫరాను మెరుగుపర్చాలని కోరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మాధవహిల్స్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్‌హోల్స్‌లో పూడిక తీసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఔట్‌లెట్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే సీసీ రోడ్లు వేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను సైతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఎస్ఆర్ శంకరన్‌కు నివాళి..

రాయదుర్గం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలోని గురుకుల విద్యాలయాల సంస్థలో బుధవారం ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రిన్సిపాల్ అంజన్న, కల్పనతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. శంకరన్ పీపుల్స్ ఐఏఎస్ అధికారిగా ప్రసిద్ధి చెందారని, గురుకుల విద్యకు పునాది వేశారని తెలిపారు. గౌలిదొడ్డి పాఠశాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అడ్లూరి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్య పరిష్కారానికి రూ.1.50 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన



సమాజానికి పోలీసులు అందించే సేవల గురించి విద్యార్థులకు వివరిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ముఖ్య ఉద్దేశమని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్ అన్నారు. సమాజానికి పోలీసులు అందించే సేవలను విద్యార్థుకు వివరించారు. అక్టోబరు 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీసు వారోత్సవాల్లో భాగంగా బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. షీ టీమ్స్, సైబర్ క్రైం, ఆయుధ చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసింగ్‌లో ఉన్న అనేక విభాగాలు, వెపన్స్, కమ్యూనికేషన్ వింగ్స్, షీ టీమ్స్, సైబర్ క్రైం వింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి పోలీసులు శాంతిభద్రతలను ఏ విధంగా కాపాడుతున్నారనే అంశాలను డీసీపీ విద్యార్థులకు వివరించారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు బాలానగర్ సీఐ నర్సింహరాజు, సిబ్బందిని డీసీపీ అభినందించారు. ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ టి.నర్సింహరాజు, డీఐ సత్రం, ఎస్సై మహ్మద్ హాజీమియా, అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, ఏఎస్ఐ హనుమయ్య పాల్గొన్నారు.

యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి

- ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేసిన గోపాల్‌నగర్ వాసులు



యూఎల్‌సీ ప్లాట్ల యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గోపాల్‌నగర్‌లో యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పలువురు కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి బాధితులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లిమిటెడ్ కంపెనీ తమ సమస్యను పరిష్కరిస్తామని, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. మేం కాకపోతే మీరు ఇప్పట్లో ఇళ్లు కట్టుకోలేరని, తాము అడిగిన పర్సంటేజీకి ఒప్పుకోవాలని అగ్రిమెంట్లు చేసుకుంటూ గందరగోళం సృష్టిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ స్థలాల్లో మీరు ఇండ్లు కట్టుకోవచ్చని, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నచ్చినట్లు నిర్మాణాలు చేసుకోవాలని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మురళి, వెంకట్‌రెడ్డి, రవివర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేష్, ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇందిరానగర్ బస్తీలో ఇళ్ల సర్వే పూర్తి

- త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావుకు అందనున్న నివేదిక
- ఆ వెంటనే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల నిర్వహణకు కసరత్తు

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో ఉన్న గుడిసెలు/ఇండ్ల సర్వే కోసం ఏర్పాటు చేసిన అడహక్ కమిటీ సర్వే పూర్తి చేసింది. ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆ సంఘం జనరల్ సెక్రెటరీ, కోశాధికారి తమ పదవులకు రాజీనామ చేయడంతో సంఘంను రద్దు చేసి ఇండ్ల సర్వే కోసం ఎమ్మెల్యే ఆదేశాలతో అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఇళ్ల సర్వే పూర్తి చేశారు. బస్తీలో ఒకప్పుడు 1100 గుడిసెలు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్య 1600లకు చేరినట్లు సర్వేలో తేలినట్లు తెలిసింది. అందులో 998 మంది మాత్రమే అసలైన లబ్ధిదారులు కాగా, రోడ్డు విస్తరణలో గుడిసెలను కోల్పోయిన వారు 180 మంది, పాత గుడిసెలు ఉన్న వారు 450 మంది ఉంటారని.. మొత్తం కలిపి 600 పైచిలుకు ఉండవచ్చునని సర్వే రిపోర్టును బట్టి తెలుస్తోంది. గతంలో పనిచేసిన సంఘం సభ్యులు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించి నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లాట్స్ కొనుగోలు చేసినట్లు బస్తీ వాసులు అంటున్నారు. సంఘం సభ్యులతో పాటు స్థానిక నాయకులు కొందరు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించినట్లు తెలిసింది. ఓ బడా నేత అండదండలతోనే గుడిసె వాసులను బురిడీ కొట్టించి ప్లాట్ల అమ్మకాలు చేపట్టారని బస్తీ వాసులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సర్వే నివేదికను రెండు రోజుల్లో ఎమ్మెల్యే కృష్ణారావుకు అందజేసి ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు బస్తీ పెద్దలు కసరత్తు మొదలుపెట్టారు.



ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మెరీనా స్కై అధ్యక్షుడు ఓంకార్ రెడ్డి తదితరులు

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటేందుకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని మెరీనా స్కైస్ అధ్యక్షుడు ఓంకార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ కార్యదర్శి సుమిత్, సభ్యుడు ఉదయ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. మూసాపేట్, కైత్లాపూర్, ఐడీఎల్ ట్యాంక్ మార్గం ద్వారా వెళ్లి రోజూ గేటెడ్ కమ్యూనిటీల్లో వేల మంది పనిచేస్తున్నారన్నారు. రానున్న విల్లాలు, బహుళ అంతస్తుల భవనాలను దృష్టిలో పెట్టుకొని పాదచారులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆటోలు, బస్సులు దిగి రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

టపాసులు కాల్చొద్దన్నందుకు ఘర్షణ

యూసుఫ్‌గూడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20న యాదగిరినగర్ కమాన్ గల్లీలో దీపావళి పండుగ సందర్భంగా కలీం అనే వ్యక్తి టపాసులు కాలుస్తుండగా రఫత్ సయ్యద్ వద్దని చెప్పారు. దీంతో కొంతసేపు వాగ్వాదం జరిగింది. ఇరు కుటుంబాల వారు ఘర్షణ పడుతుండగా 100కు ఫోన్ చేసి స్థానికులు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు మహిళలు, పురుషులు బూతులు తిట్టుకుంటూ, పిడి గుద్దులు గుద్దుకుంటున్న ఇరువర్గాలను చూసి చెదరగొట్టారు. ఘర్షణకు కారణమైన కలీం, రఫత్ సయ్యద్‌ను అదుపులోకి తీసుకొని ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

మరో ప్రాంతంలో..

లక్ష్మీనరసింహ నగర్‌కు చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ కాకర్స్ కాల్చి సమీపంలోని ప్రార్థన మందిరంలోకి విసిరారని ఇదే బస్తీకి చెందిన సయ్యద్ సాదిక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న అంబేడ్కర్‌నగర్ వాసులు

అంబేడ్కర్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్, మంజీరా వాటర్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని స్థానికులు బుధవారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పగిలిన మ్యాన్‌హోల్స్ స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో తాగునీరు లోప్రెజర్‌తో వస్తుందని కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చారని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో బోయ కిషన్, బప్పిరప్ప, వెంకటేష్, రంగస్వామి, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

అయ్యప్పస్వామికి విశేష పూజలు

చందానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం అయ్యప్ప స్వామికి విశేష పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషకాలు, అర్చనలు, గణపతి హోమం అనంతరం మాలధరణ చేశారు. సుమారు 250మంది దీక్ష తీసుకున్నారు. ప్రసాద్ గురుస్వామి మాలలు వేశారు. మధ్యాహ్నం భిక్ష అందజేశారు. బీహెచ్‌ఈఎల్ తత్వమసి అయ్యప్ప దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు,హోమం చేశారు. 525 మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు.



అయ్యప్ప మాలధారులకు భిక్ష వడ్డిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

అయ్యప్ప భక్తులకు భిక్ష ప్రారంభం

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సెవెన్‌హిల్స్‌ని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పలకు అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరై అయ్యప్ప మాలాధరణ భక్తులకు భిక్షను వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా జరుగుతున్న అన్న సమారాధాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు అన్నదానం ఉంటుందన్నారు. అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జీ మిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 50, గోబి పువ్వు 30, దొండకాయ 25, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 55, బీట్‌రూట్ 41, క్యాప్సికం 55, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.55, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

చౌరస్తాల్లో సిగ్నల్స్ ఏర్పాటు ఎప్పుడో?

- గాజులరామారం డివిజన్‌లోని రోడ్లపై నిత్యం ప్రమాదాలు
- నివారణకు చర్యలు చేపట్టని అధికారులు
- సిగ్నల్స్, డివైడర్ల ఏర్పాటుతో ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చంటున్న స్థానికులు

గాజులరామారం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్, మహాదేవపురం, కైసర్‌నగర్‌ల్లోని రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు అధికారులు వచ్చి హడావిడి చేసి, చేతులు దులుపుకుంటున్నారు తప్ప.. వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అక్కడక్కడ రోడ్డు విస్తర్ణ కార్యక్రమం చేపట్టి, వాహనాలను సాఫీగా వేళ్లేందుకు అధికారులు చర్యలు చేపట్టినా అవి ద్విచక్ర వాహనదారుల పార్కింగ్‌లకే పరిమితమయ్యాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళలో మహాదేవపురం, గాజులరామారం, దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ చౌరస్తాల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోంది. వాహనాల తాకిడి అధికంగా ఉండటం, వాటికి సరిపడ రోడ్డులు లేక పోవడం వల్ల ఈ సమస్య వస్తోంది.

- గతంలో కైసర్‌నగర్ మూల మలుపు వద్ద ఓ టిప్పర్ యూటర్న్ చేయబోయి, రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో అది విరిగి పోయింది. రాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది కావున పెను ప్రమాదం తప్పినట్లైందని, అదే పగటిపూట అయితే పరిస్థితి మరోలా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ●అలాగే ప్రగతినగర్ నుంచి గాజులరామారానికి వచ్చే ఓ ద్విచక్ర వాహనదారుడు అదే ప్రదేశంలో తన వాహనాన్ని యూటర్న్ చేసుకుంటుండగా ముందు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. మరో ఘటనలో కారులో ప్రయాణిస్తున్న యువకులు దేవేందర్‌నగర్ చౌరస్తాలో యూటర్న్ తీసుకుంటూ పక్కనే ఉన్న టీకొట్టు నిర్వాహకుడిని ఢీకొట్టారు. అలాగే మహాదేవపురం చౌరస్తాలో కూకట్‌పల్లి నుంచి షాపూర్‌నగర్‌కు వెళ్లి ద్విచక్ర వాహనం వస్తున్న వారిని ఢీకొనడంతో వారికి గాయాలయ్యాయి. ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయని పలువురు తెలుపుతున్నారు.


మహాదేవపురం చౌరస్తాలో కిలో మీటరు పైనే రోడ్డుపై నిలిచిన వాహనాలు


గాజులరామారం చౌరస్తాలో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

సిగ్నల్స్ దిమ్మెలతోనే సరి..

ప్రమాదాల నివారణకు అధికారులు గతంలో చౌరస్తాల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా సిగ్నల్స్ ఏర్పాటుకు దిమ్మెలను నిర్మించారు. వీటిని నిర్మించి ఏడాది పూర్తైనా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అనే చందంగా మారింది. దీంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఫలితంగా రోడ్డుపై వాహనదారులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి చౌరస్తాల్లో త్వరలోనే సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

డివైడర్లు ఏర్పాటు చేయాలి



ప్రమాదాలు జరగకుండా రోడ్లపై అధికారులు డివైడర్లను ఏర్పాటు చేయాలి. వాహనదారులు రోడ్లపై తమ వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఈ విషయంపై దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

- చెట్ల వెంకటేష్, దేవేందర్‌నగర్

సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



చౌరస్తాల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాం. అయినా ప్రయోజనం లేదు. మహాదేవపురం , గాజులరామారం చౌరస్తాలో ప్రమాదాలు ఎక్కువగా జరుతున్నాయి. సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గుతాయి.

- దుగ్యాల ప్రసాద్ , మహాదేవపురం

మద్యం షాపుల దరఖాస్తుల తుది గడువు నేడు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో 118 షాపులకు గానూ ఇప్పటి వరకు 5548 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గురువారంతో దరఖాస్తులను చేసుకునే గడువు ముగియనుంది. దరఖాస్తు చేసుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ తెలిపారు. రూ.3 లక్షల నాన్ రిఫండబుల్ డీడీ తీసుకుని దరఖాస్తు చేయాలని, ఈనెల 27వ తేదీన ఫిరోజ్‌గూడలోని పల్లవి ఫంక్షన్‌హాల్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి డ్రా తీస్తామని పేర్కొన్నారు.



శివస్వాముల మాలధారణ

కార్తీకమాసం సందర్భంగా జగద్గిరిగుట్ట శివసీతారామాంజనేయ ఆలయంలో కార్పొరేటర్ జగన్ స్వామి ఆధ్వర్యంలో శివస్వాములకు బుధవారం మాలాధారణ చేశారు. 14 రోజుల పాటు స్వాములకు ఇక్కడ అన్నదానం చేస్తారు.

-జీడిమెట్ల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి)


రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారం

మహేంద్రనగర్‌లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ మహేంద్రనగర్‌లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లపై ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. దీంతో ఆ మార్గంలో వెళ్లే వారు ఎగసి వస్తున్న దుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తోంది. చెత్త కుప్పలు నుంచి ప్లాస్టిక్ కవర్లు గాలికి ఎగిరి రోడ్డుపైకి వస్తున్నాయని, దీంతో ఈ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

కార్తీకమాస పూజలు ప్రారంభం

షాపూర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సూరారంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కార్తీకమాస పూజలు ప్రారంభమయ్యాయని, నవంబరు 20వ తేదీ వరకు ఈ పూజలు జరుగుతాయని దేవాలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ తెలిపారు. పూజల్లో భాగంగా నవంబరు 17వ తేదీ (4వ సోమవారం) ఉదయం 10 గంటలకు హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ ఆధ్వర్యంలో ఉమమహేశ్వరస్వామి వారి కల్యాణం నిర్వహిస్తారని అన్నారు. కార్తీకమాస పూజల్లో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మదన్‌గౌడ్ కోరారు.


ఉమామహేశ్వర స్వామి

త్వరలో అందుబాటులోకి డీసీపీ కార్యాలయ భవనం



పేట్‌బషీరాబాద్‌లోని పోలీసు క్వార్టర్స్ ముందు నూతనంగా నిర్మించిన మేడ్చల్ జోన్ డీసీపీ కార్యాలయం త్వరలోనే అందు బాటులోకి రానున్నది. దాదాపు రూ. 2 కోట్లతో చేపట్టిన భవనం నిర్మాణం పూర్తి కావడంతో ప్రస్తుతం రంగులు వేస్తున్నారు. త్వరలోనే డీసీపీ కార్యాలయ భవనం అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

-పేట్‌బషీరాబాద్ , అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి)

రెస్టారెంట్‌లో కుప్పకూలి యువకుడి మృతి

హైదర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఓ హోటల్‌లో భోజనం చేసిన యువకుడు అకస్మాత్తుగా కుప్పకూలి మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన భువనకుమార్(24) ఎంసీఏ పూర్తి చేసి నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్ 3లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా ఈ నెల 21న రాత్రి భువనకుమార్ స్నేహితులతో కలిసి ఓ రెస్టారెంట్‌లో భోజనం చేయడానికి వెళ్లాడు. అక్కడ చికెన్ బిర్యానీ, చికెన్ లాలీపాప్ తిన్నాడు. అనంతరం నిమ్మరసం తాగి మళ్లీ గోంగూర తిన్నాడు. అనంతరం చేతులు కడుక్కునేందుకు కుర్చీలో నుంచి లేవగా కుప్పకూలిపోయాడు. వెంటనే అతడి స్నేహితులు, రెస్టారెంట్ సిబ్బంది సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వైద్యులు సీపీఆర్, షాక్ చికిత్స చేశారు. స్పందన లేకపోవడంతో మృతిచెందినట్లు నిర్ధారించారు. స్నేహితులు మృతుడి తండ్రికి సమాచారం ఇచ్చారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


భువనకుమార్ మృతదేహం


బాపూనగర్‌లో రోడ్డుపై పారుతున్న మురుగు

బాపూనగర్‌లో అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ రోడ్ నెంబర్ 4లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ప్రధానంగా రోడ్ నెంబర్ 5 నుంచి కాలనీ మధ్యలోంచి వెళ్లే లింకు రోడ్డులో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు లీకవుతూ రోడ్డుపై పారుతోంది. రోజూ మురుగు పారుతుండడంతో రోడ్డంతా ఆకు పచ్చగా మారిందంటే సమస్య ఎప్పటి నుంచి ఉందో అర్థమవుతుంది. ఐ

అదే విధంగా పద్మానగర్ రింగురోడ్డు పానీపూరి బండి వద్ద మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు ఉబికి వస్తూ వాజ్‌పేయినగర్ వరకు పారడం వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసన వస్తుండటంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.


అతిథుల చేతుల మీదుగా పట్టాను అందుకుంటున్న పీజీడీఎం విద్యార్థిని

ఘనంగా 'శివశివాని' స్నాతకోత్సవం

●214 మందికి పట్టాలు అందజేసిన రామకృష్ణ సాతలూరి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): శివ శివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 2023-25 బ్యాచ్ స్నాతకోత్సవం బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐసీటీఈ చైర్మన్ టీజీ సీతారాం (వర్చువల్), విశిష్టఅతిథిగా శక్తి ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ సీఈఓ రామకృష్ణ సాతలూరి, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఆర్తి, శైలేష్ పాల్గొన్నారు. కాగా, అతిథుల చేతుల మీదుగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమో ఇన్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం) పూర్తి చేసిన 214 మంది విద్యార్థులకు పట్టాలను అందజేశారు. అలాగే, మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌తో పాటు ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శక్తి ఎనర్జీస్ సీఈఓ రామకృష్ణ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విద్యార్థులు జాబ్ మార్కెట్‌కు కావాల్సిన స్కిల్స్‌ను పొందాలని సూచించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రెసిడెంట్ శైలేష్ మాట్లాడుతూ, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి విద్యార్థి మరింతగా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. డైరెక్టర్ అంబుజ్ గుప్తా మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల్లోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు హాజరయ్యారు.


లారీ నుంచి చీరలను దింపుతున్న సిబ్బంది

మున్సిపాలిటీకి చేరుకున్న పొదుపు మహిళల చీరలు

దుండిగల్,అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ-దుండిగల్ మండల పరిధిలోని పొదుపు సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 780 పొదుపు మహిళా సంఘాలకు (ఒక్కో సంఘంలో 10 మంది సభ్యులు) మొత్తం 7800 చీరలను మున్సిపల్ కార్యాలయానికి పంపించింది. మెప్మా సీఈఓ మంజుల పర్యవేక్షణలో పొదుపు సంఘాల మహిళలు ఈ చీరలను కౌన్సిల్ హాల్‌లో భద్రపర్చారు. ప్రభుత్వం ఆదేశించిన వెంటనే వీటిని పంపిణీ చేయనున్నారు. వాస్తవానికి వీటిని బతుకమ్మ పండుగ సమయంలోనే పంపిణీ చేయాల్సి ఉండగా.. ప్రభుత్వం సకాలంలో చీరలను తెప్పించకపోవడంతో ఆలస్యం జరిగింది. నవంబరు 9వ తేదీన ఈ చీరలను పంపిణీ చేయనున్నారు.

జీతాల కోసం 'పోలీసు కార్మికుల' నిరసన

●నెలనెలా ఇప్పించాలని అధికారులకు విజ్ఞప్తి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని పోలీసు కార్మికులు వాపోయారు. మేడ్చల్ జోన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో 39 మంది మహిళా కార్మికులు కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్, డీసీపీ, ఏసీపీ పరిధుల్లో పని చేస్తున్న కార్మికులు పనులను బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ, గతంలో జీఎంఆర్ ఏజెన్సీ ఉన్నప్పుడు జీతాలు, పీఎఫ్‌లు నెల నెలా వచ్చేవని, 2024 జూలై నుంచి రెస్కోనా ఏజెన్సీ వారు తీసుకున్నప్పటి నుంచి జీతాలు, ఎఫ్ఎఫ్‌లు సరిగా రావడం లేదని వాపోయారు. పదేళ్ల నుంచి తాము కాంటాక్ట్ కార్మికులుగా వెట్టి చాకిరి చేస్తున్నామని వాపోయారు. నెల నెలా వచ్చే రూ. 9 వేల జీతం వస్తేనే పూట గడిచే మాలాంటి సాధారణ కుటుంబాలకు జీతాలు రాక పోతే ఎలా అని ప్రశ్నించారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీతో నెల నెలా జీతాలు ఇచ్చేలా చూడాలని మహిళా కార్మికులు కోరుతున్నారు.


పేట్‌బషీరాబాద్ పీఎస్ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కార్మికులు

పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ముఖ్య ఉద్దేశమని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ అన్నారు. సమాజానికి పోలీసులు అందించే సేవలను విద్యార్థుకు వివరించారు. అక్టోబరు 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీసు వారోత్సవాల్లో భాగంగా బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. షీ టీమ్స్, సైబర్ క్రైం, ఆయుధ చట్టంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసింగ్‌లో ఉన్న అనేక విభాగాలు, వెపన్స్, కమ్యూనికేషన్ వింగ్స్, షీ టీమ్స్, సైబర్ క్రైం వింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి పోలీసులు శాంతిభద్రతలను ఏ విధంగా కాపాడుతున్నారనే అంశాలను డీసీపీ విద్యార్థులకు వివరించారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు బాలానగర్ సీఐ నర్సింహరాజు, సిబ్బందిని డీసీపీ అభినందించారు. కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, సీఐ టి.నర్సింహరాజు, డీఐ సత్రం, ఎస్సై మహ్మద్ హాజీమియా, అడ్మిన్ ఉమెన్ ఎస్సై సరితారెడ్డి, వినోద్‌కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


సమాజానికి పోలీసులందించే సేవలను విద్యార్థులకు వివరిస్తున్న డీసీపీ సురేశ్‌కుమార్

ఇందిరానగర్ బస్తీలో ఇళ్ల సర్వే పూర్తి

- త్వరలోనే ఎమ్మెల్యే కృష్ణారావుకు అందనున్న నివేదిక
- ఆ వెంటనే బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల నిర్వహణకు కసరత్తు

బాలానగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో ఉన్న గుడిసెలు/ఇండ్ల సర్వే కోసం ఏర్పాటు చేసిన అడహక్ కమిటీ సర్వే పూర్తి చేసింది. ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఆ సంఘం జనరల్ సెక్రెటరీ, కోశాధికారి తమ పదవులకు రాజీనామ చేయడంతో సంఘంను రద్దు చేసి ఇండ్ల సర్వే కోసం ఎమ్మెల్యే ఆదేశాలతో అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఇళ్ల సర్వే పూర్తి చేశారు. బస్తీలో ఒకప్పుడు 1100 గుడిసెలు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్య 1600లకు చేరినట్లు సర్వేలో తేలినట్లు తెలిసింది. అందులో 998 మంది మాత్రమే అసలైన లబ్ధిదారులు కాగా, రోడ్డు విస్తరణలో గుడిసెలను కోల్పోయిన వారు 180 మంది, పాత గుడిసెలు ఉన్న వారు 450 మంది ఉంటారని.. మొత్తం కలిపి 600 పైచిలుకు ఉండవచ్చునని సర్వే రిపోర్టును బట్టి తెలుస్తోంది. గతంలో పనిచేసిన సంఘం సభ్యులు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించి నగరంలోని పలు ప్రాంతాల్లో ఫ్లాట్స్ కొనుగోలు చేసినట్లు బస్తీ వాసులు అంటున్నారు. సంఘం సభ్యులతో పాటు స్థానిక నాయకులు కొందరు బినామీ పేర్లతో ప్లాట్లను సొంతం చేసుకుని వాటిని విక్రయించినట్లు తెలిసింది. ఓ బడా నేత అండదండలతోనే గుడిసె వాసులను బురిడీ కొట్టించి ప్లాట్ల అమ్మకాలు చేపట్టారని బస్తీ వాసులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సర్వే నివేదికను రెండు రోజుల్లో ఎమ్మెల్యే కృష్ణారావుకు అందజేసి ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు బస్తీ పెద్దలు కసరత్తు మొదలుపెట్టారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించండి

షాపూర్‌నగర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లుల బకాయిలు సకాలంలో చెల్లించని వారిపై చర్యలు అధికారులు సిద్ధమవుతున్నారు. మొండి బకాయిదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనేందుకు ఉపక్రమిస్తున్నారు. ఒక నెల బిల్లులు చెల్లించకున్నా మీటర్ల కనెక్షన్ తొలగించేందుకు నడుం బిగిస్తున్నారు. వినియోగదారుడికి విద్యుత్ బిల్లు అందజేసిన 14 రోజుల్లోగా చెల్లించకుంటే కనెక్షన్ కట్ చేయాలంటూ ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలను కింది స్థాయి సిబ్బంది అమలు చేస్తున్నారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని సూచిస్తున్నారు. బిల్లులు సకాలంలో చెల్లించని వారు లేట్ ఫీజు కింద రూ. 25 అదనంగా కట్టాల్సి ఉంటుందని సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. జరిమానా లేకుండా వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని అధికారులు కోరుతున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో పేదలపై తగ్గిన ఆర్థిక భారం

షాపూర్‌నగర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిన నేపథ్యంలో బుధవారం సూరారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో జీఎస్‌టీ 2.0 సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి వర్గాలపై తగ్గిన ఆర్థిక భారంపై అవగాహన కల్పించారు. సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగి న ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, కౌన్సిల్ మెంబర్ దుర్యోధనరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తగ్గిన జీఎస్‌టీని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. జీఎస్టీ తగ్గింపుతో అన్నింటిపై ధరలు తగ్గనున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్‌రెడ్డి, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సిద్దార్థ్, సరోజ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా నాగేంద్రచారి



దుండిగల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడి గా కుత్బుల్లాపూర్‌కు చెందిన నాగేంద్రచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి జాతీ య కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ఐజేయూ జాతీయ, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

బాధ్యతలు తీసుకున్న 'గండిమైసమ్మ-దుండిగల్' కొత్త తహసీల్దార్

దుండిగల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ -దుండిగల్ మండల తహసీల్దారుగా ఎస్.రాజేశ్వర్‌రెడ్డి బుధవారం రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను మూడ్రోజుల క్రితం జిల్లా వ్యాప్తంగా జరిగిన తహసీల్దార్ల బదిలీలో భాగంగా ఇక్కడ తహసీల్దార్‌గా నియమించారు. ప్రభుత్వ భూములను కాపాడటంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.



తహసీల్దార్‌కు సత్కారం

గండిమైసమ్మ - దుండిగల్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్‌రెడ్డిని కుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ బుధవారం కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ్‌గౌడ్, బండారి మహేష్, దొంతి మహేష్ ముదిరాజ్ ఉన్నారు. - దుండిగల్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి)


ప్లాట్ల యజమానులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి

●ఎమ్మెల్యేకు గోపాల్‌నగర్ వాసుల విజ్ఞప్తి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గోపాల్‌నగర్‌లో యూఎల్‌సీ ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలని బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పలువురు కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి బాధితులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లిమిటెడ్ కంపెనీ తమ సమస్యను పరిష్కరిస్తామని, డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. మేం కాకపోతే మీరు ఇప్పట్లో ఇళ్లు కట్టుకోలేరని, తాము అడిగిన పర్సంటేజీకి ఒప్పుకోవాలని అగ్రిమెంట్లు చేసుకుంటూ గందరగోళం సృష్టిస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ స్థలాల్లో మీరు ఇళ్లు కట్టుకోవచ్చని, తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మురళి, వెంకట్‌రెడ్డి, రవివర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేష్, ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.